
ఎల్బీనగర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


ఎల్బీనగర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నేత ప్రభాకర్‌మాదిగ, టీపీసీసీ నేత చంద్రశేఖర్


చంపాపేట చౌరస్తాలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

వనస్థలిపురం, జూలై 6(ఆంధ్రజ్యోతి): భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని శనివారం ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు జోగు రాములు, టంగుటూరి నాగరాజు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.

ఎల్బీనగర్: సరూర్‌నగర్ డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బేర బాలకిషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహేందర్‌యాదవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకుడు నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి కిషోర్, సుదర్శన్‌ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చంపాపేట: బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని డివిజన్‌లోని అంబేడ్కర్‌వాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్ల రఘుమారెడ్డి హాజరై జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నర్సింహ, బాలకృష్ణ పాల్గొన్నారు.

చంపాపేట చౌరస్తాలో..

చంపాపేట చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, భైగళ్ల రాము, రాము, లక్ష్మణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు బద్రీనాథ్, తోకటి కిరణ్, శివ, భానుప్రకాష్ రెడ్డి, రణధీర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మూసారాంబాగ్‌లో..

చాదర్‌ఘాట్: మూసారాంబాగ్ బ్రిడ్జి చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపకుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ భువనగిరి చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కె.రమేష్ మాదిగ, గ్యార సతీష్ తదితరులు నివాళులర్పించారు.

సరూర్‌నగర్: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో బీజేఆర్ యువజన సంఘం అధ్యక్షుడు జొన్నాడ నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం ముఖ్య ప్రతినిధులు తిమ్మని గిరీశ్, నీరుడి శ్రీరాములు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బొర్ర రవికుమార్, గురవని నర్సింగ్‌రావు, పగడాల ఉమేశ్, ఇబ్రాం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, బేర బాలకిషన్ తదితరులు


బాలాపూర్‌లో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నర్సింగ్‌రావు, గిరీశ్, శ్రీరాములు తదితరులు


చంపాపేటలోని అంబేడ్కర్‌వాడలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి


ధోబీఘాట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం

ధోబీఘాట్ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ మల్లేషం

వనస్థలిపురం, జూలై 6(ఆంధ్రజ్యోతి): నాగోల్‌లోని ధోబీఘాట్‌ను తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం అన్నారు. శనివారం నాగోల్ గ్రామంలోని ధోబీఘాట్‌ను ఎమ్మెల్సీ పరిశీలించి రజక వృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రజక వృత్తిదారులు ధోబీఘాట్‌లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పది లక్షల సొంత నిధులు మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు. అతి త్వరలోనే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ధోబీఘాట్‌ను సుందరీకరణ చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగోల్ రజక నాయకులు బొడ్డుపల్లి మధు, బీ.మహేందర్‌నాథ్, బొడ్డుపల్లి కృష్ణ, సహదేవ్, బీ.శ్రీనివాస్, లక్ష్మమ్మ, రాధ, విగ్నేష్ కుమార్ పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలుస్తాం: మధుయాష్కీగౌడ్


టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను కలిసిన కార్పొరేటర్ సుజాతానాయక్

చంపాపేట: ఎల్బీనగర్ నియోజకవర్గ సమస్యలతో పాటు హస్తినాపురం డివిజన్‌లో నెలకొన్న ప్రధానమైన సమస్యల పరిష్కారం కోసం త్వరలో రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబును కలువనున్నట్లు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మధుయాష్కీగౌడ్ అన్నారు. శనివారం టీకేఆర్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాతానాయక్‌తో మధుయాష్కీగౌడ్ సమావేశమయ్యారు. హస్తినాపురం డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యలను కార్పొరేటర్ మధుయాష్కీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధానమైన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, లోహిత్‌రెడ్డి, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తుల అవయదానం పదమూడు మందిలో వెలుగులు

- గుండె, కాలేయం, లంగ్స్‌తో ఇతర అవయవాల దానం

హైదరాబాద్ సిటీ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు వ్యక్తుల అవయవదానంతో పదమూడు మందికి పునర్జన్మ లభించింది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన ఇద్దరు వ్యక్తుల బ్రెయిన్ డెడ్ కావడంతో వారి నుంచి సేకరించిన మూత్రపిండాలు, కాలేయం, గుండె, లంగ్స్, కార్నియా అవయవాలను సేకరించి అవసరమైన వారికి మార్పిడి చేశారు. వరంగల్‌కు చెందిన ల్యాబ్‌టెక్నీషియన్ సిరికొండ ప్రసాద్ (36) గతనెల 27న బైక్‌పై వెళ్తుండగా కిందపడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగా శుక్రవారం పరిస్థితి విషమించడంతో బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. దీంతో జీవన్‌దాన్ కో-ఆర్డినేటర్స్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో అవయవదానానికి అంగీకరించారు. సిరికొండ ప్రసాద్ నుంచి అవయవాలను సేకరించారు. కాగా, ఈస్ట్‌మారేడ్‌పల్లికి చెందిన టి.నర్సింగ్‌రావు(39) జూన్ 28న ద్విచక్రవాహనంపై నుంచి కింద పడ్డారు. వెంటనే అతన్ని ఆస్పత్రిలో చేర్పించి చికిత్సలు జరిపిస్తుండగా శుక్రవారం బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులకు జీవన్‌దాన్ కోఆర్డినేటర్స్ అవగాహన కల్పించడంతో అవయవదానానికి ముందుకు వచ్చారు. దీంతో ఇరువురి నుంచి సేకరించిన అవయవాలను అవసరమైన 13మందికి అమర్చారు.

సంస్థ అభివృద్ధి కోసం పని చేయండి: శ్రీకర్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మదర్ డెయిరీ కార్మికులను రెగ్యులర్ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చిర్ర వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు శనివారం మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డిని కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీకర్‌రెడ్డి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం ఉద్యోగులంత కష్టపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ గణేష్, నాయకులు నరేష్, లక్ష్మి, శ్రీలత, మంజుల, రాజేశ్వరీ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సబితను కలిసిన కాలనీ నూతన కార్యవర్గం ప్రతినిధులు

కాలనీల్లోని సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే సబిత

సరూర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే పీ.సబితారెడ్డి అన్నారు. అల్మాస్‌గూడలోని వినాయకహిల్స్ కాలనీ ఫేజ్-1 నూతన కార్యవర్గం ప్రతినిధులు కార్పొరేటర్ బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సబితను ఆమె నివాసంలో కలిసి కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వారిని అభినందించి మాట్లాడుతూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతానని హామీ ఇచ్చారు.

నూతన కార్యవర్గం

వినాయకహిల్స్ ఫేజ్-1 నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది. అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యాదగిరిగౌడ్, గౌరవాధ్యక్షుడిగా వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా నర్సింహగౌడ్, కోశాధికారిగా శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా హరినాథ్‌రెడ్డి, రమేశ్, సంయుక్త కార్యదర్శులుగా ఆంజనేయులు, సుధాకర్‌రెడ్డి, సలహాదారులుగా వెంకటేశ్, రాంరెడ్డి, నర్సింహయాదవ్, మురళీకృష్ణ, రంజ్యానాయక్, వెంకటేశ్, సభ్యులుగా భూపాల్‌రెడ్డి, మురళి, స్వతంత్రకుమార్, దశరథ్‌నాయక్, రమేశ్‌బాబు, కృష్ణమాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మంత్రి పొన్నంను కలిసిన దుర్గయ్యగౌడ్


మంత్రి పొన్నంకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్

చంపాపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.దుర్గయ్యగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మహాత్మాజ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్ షిప్(విదేశీ విద్య) కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న స్కాలర్‌షిప్ ఏడాదికి కేవలం 3వందల మందికి మాత్రమే అందుతుందన్నారు. దాన్ని 3వందల నుంచి 3వేల మందికి అందేవిధంగా పెంచాలని ఆయన మంత్రిని కోరారు. బీసీ విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని, బీసీల సంక్షేమం కోసం రూ.20వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ తీసుకరావాలని ఆయన మంత్రి ని కోరారు. నాయకులు రాచాల యుగంధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ పోస్ట్‌బాక్స్ నినాదం గొప్పది: డీసీపీ


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్

చంపాపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికీ పోస్ట్ బాక్స్ నినాదం ప్రచారం చేయడం గొప్ప కార్యక్రమం అని ఎల్బీనగర్ డీసీపీ సీహెచ్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ గాయత్రీనగర్ చౌరస్తాలోని స్థానిక ఉత్పత్తుల కేంద్రం(ఎల్‌పీడీఓ)చైర్మన్ భరత్ సంఘం ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫర్ బెటర్ నేషన్ అనే శీర్షికపై విద్యార్థులకు ఇటీవల వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శనివారం డీసీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ 15సంవత్సరాల కిందట ప్రతి ఒక్కరూ ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపేవారని అన్నారు. ప్రస్తుతం అలాంటి రోజులు కనుమరుగైనట్లు, మళ్లీ ఆ రోజులను గుర్తు చేస్తూ ఎల్‌పీడీఓ పోస్ట్ బాక్సులను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జాతీయ వాయిద్య కళాకారుల అధ్యక్షులు ఎల్వీ.చెన్నారావు, న్యాయవాది శ్రీనివాసాచారి, శారద, మోహన్‌రావు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం


మాట్లాడుతున్న సిరిసిల్ల రాజయ్య

పంజాగుట్ట, జూలై 6(ఆంధ్రజ్యోతి): విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, నాణ్యమైన విద్య ప్రభుత్వ లక్ష్యం కావాలని పలువురు వక్తలు అన్నారు. విద్యా సంక్షోభాన్ని సర్కార్ గుర్తించాలని, ఎక్కువ నిధులు కేటాయించి సంస్కరణలు తేవాలని, విద్యపై నిర్లక్ష్యంతో ఒక తరానికే అన్యాయం చేయకూడదని వారన్నారు. జవహర్ బాల్‌మంచ్(జేబీఎం)సంస్థ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న విద్యామిషన్ పై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సంస్థ చైర్మన్ మామిడి రిషికేశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, క్రాంతి తదితరులు హాజరై మాట్లాడారు. ఆర్థికంగా ఎంత అభివృద్ధి సాధించినా విద్యావంతులైన మానవ వనరులు లేకపోతే అభివృద్ధి అసాధ్యమని అన్నారు. అత్యధిక యువత కలిగిన దేశాన్ని పటిష్టమైన దేశంగా మార్చాలంటే విద్యతోనే సాధ్యమని అన్నారు.


నాగోల్‌లోని బీజేపీ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ అరుణసురేందర్‌యాదవ్


వైశాలీనగర్ జలమండలి కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులతో కలిసి మొక్కను నాటుతున్న కార్పొరేటర్ శ్వేత

'అమ్మ పేరున ఒక మొక్క' నినాదాన్ని ఆచరించాలి

సరూర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ 'అమ్మ పేరున ఒక మొక్క' నినాదాన్ని ఆచరించి మొక్కలు నాటి సంరక్షించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పార్టీ శ్రేణులకు సూచించారు. శనివారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖర్జీ జయంతి వేడుకల్లో అందెల పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ఆవరణలో అమ్మ పేరున ఒక మొక్క నాటారు. కార్యక్రమంలో బీజేపీ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు సీహెచ్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, నాయకులు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, ఏనుగు రాంరెడ్డి, తోట ప్రతాప్‌రెడ్డి, రవికాంత్‌గౌడ్, జెనిగె శ్రీశైలం, రవిగౌడ్, నర్సింగ్‌యాదవ్, కొండల్‌యాదవ్, కృష్ణాయాదవ్, కుమార్‌చారి, నిషికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తపేట: కొత్తపేటలో డివిజన్ అధ్యక్షుడు యంచి రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించారు. అనంతరం నాయకులు న్యూనాగోల్‌లో అమ్మ పేరున మొక్కలు నాటారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి నందికొండ గీతారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ కోశాధికారి కాట విజయ, డివిజన్ ఉపాధ్యక్షుడు యాదయ్య, నాయకులు నర్సింగరావు, భాస్కర్‌రెడ్డి, చందు, స్వర్ణ, పింకీ, భారతి, సంగీత, లావణ్య పాల్గొన్నారు.


శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో శ్రీరాములుయాదవ్

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్‌లో బీజేపీ నాయకులు శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుర్పించారు. వైశాలీనగర్ జలమండలి కార్యాలయం ఆవరణలో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఉద్యానవన శాఖ అధికారి సుష్మ, శానిటేషన్ సూపర్‌వైజర్ పకృద్దీన్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, ప్రదీప్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వనస్థలిపురం: నాగోల్‌లోని బీజేపీ కార్యాలయం ఆవరణలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మనోహర్‌రెడ్డి, కేశిరెడ్డి, పద్మారెడ్డి, రాజుసాగర్, సరస్వతి, కన్నయాదవ్, శివకుమార్ పాల్గొన్నారు.

కష్టపడితేనే కలలు సాకారం

- సీవీఆర్ కాలేజీ గ్రాడ్యుయేషన్ దినోత్సవంలో ఏఎఫ్ఆర్‌సీ చైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డి
- ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు పట్టాల ప్రదానం

హైదరాబాద్ సిటీ, జూలై 6(ఆంధ్రజ్యోతి): సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులు తాము కలలుగన్న లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ వార్షిక ఫీజుల నియంత్రణ కమిటీ చైర్మన్ జస్టిస్ ఎ.గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన 20వ గ్రాడ్యుయేషన్ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి జస్టిస్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ల బీటెక్ పూర్తవుతుండగానే విద్యార్థులకు ఉద్యోగాలు(ప్లేస్‌మెంట్స్) లభిస్తుండడం హర్షించదగిన విషయమన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సీ) డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్‌చౌహాన్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్‌కు అనుగుణంగా సాంకేతిక విద్యలో కొత్తకొత్త కోర్సులు విద్యార్థులకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. బీటెక్‌లో ఏ కోర్సు చదివినప్పటికీ, ఆ రంగంలో వస్తున్న మార్పులను, కొత్త విషయాలను తెలుసుకుంటూ ఉండాలని విద్యార్థులకు సూచించారు. కలలు కనడంతోనే ఆగిపోవద్దని, ఫలప్రదం అయ్యేవరకు కష్టపడాలని పిలుపునిచ్చారు. కళాశాల చైర్మన్ చెరబుడ్డి వెంకటరాఘవ మాట్లాడుతూ బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడడంతో పాటు తల్లిదండ్రుల ఆకాంక్షలను కూడా నెరవేర్చాలన్నారు. గ్రాడ్యుయేషన్ దినోత్సవంలో అతిథుల చేతుల మీదుగా ఇంజనీరింగ్ డిగ్రీలను అందుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్మోహన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రామశాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ శివారెడ్డి, అకడమిక్ డీన్ నయనతార, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.


ఇంజనీరింగ్ విద్యార్థికి బీటెక్ పట్టాను ప్రదానం చేస్తున్న గోపాల్‌రెడ్డి, వేదికపై కళాశాల చైర్మన్ వెంకటరాఘవ, ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి

మంత్రివర్గంలో మున్నూరుకాపు సామాజిక వర్గానికి చోటు కల్పించాలి

పంజాగుట్ట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపు సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో రెండు మంత్రి పదవులను తమ సామాజికవర్గానికి కేటాయించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మున్నూరు కాపు కార్పొరేషనుకు రూ.2వేల కోట్లను కేటాయించాలని, కోకాపేటలో ఆత్మగౌరవ భవానికి మరో రూ.20కోట్లను మంజూరు చేయాలన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకోటి రాజు, కార్యదర్శి వాసాల వెంకన్న, ఆర్వీ మహేందర్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ, నర్సింగ్‌రావు, వాసాల రాజు, రాజబాబు, రవి, సాయిని శ్రీను, నిరంజన్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌ను జాతిపితగా ప్రకటించడంలో నిర్లక్ష్యం వహించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- టీపీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్

ఎల్బీనగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్‌ను జాతిపితగా ప్రకటించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కోరుతూ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగాచారి ఆధ్వర్యంలో శనివారం కొత్తపేటలో నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై విద్యార్థి దశ నుంచే ప్రొఫెసర్ జయశంకర్ గళం విప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1969 నుండి ప్రతి ఉద్యమంలో ముందున్నారన్నారు. దీక్షకు సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చామకూర రాజు, ఇన్‌చార్జి కేవీగౌడ్, చంద్రశేఖర్, వెంకటాచారి, యాదగిరి, గిరి, బీరకాయల మధుసూదన్, సైదులు, శ్యాంసుందర్‌గౌడ్, జనార్దన్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగయ్య ముదిరాజ్, సోమేశ్వర్‌రావు, వెంకటస్వామి, నిరంజన్, రాజేశ్వర్‌రావు, కుమార్, కమలమ్మ, విజయలక్ష్మి, ధర్మాచారి, మురళీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

కొత్తపేట: ఎల్బీనగర్ పీఎస్ పరిధి మన్సూరాబాద్‌లో అక్రమంగా రేషన్ బియ్యం నిలువ చేసిన నిందితుడిని శనివారం అరెస్ట్ చేశారు. బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్ భట్టుగూడెంకు చెందిన రావత్ శ్రీను(40) తుర్కపల్లికి చెందిన సూర్యతో కలిసి మన్సూరాబాద్ ప్రాంతంలో ఉండే వారి వద్ద తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నాడు. ఆ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్మేందుకు మన్సూరాబాద్ చౌరస్తాలోని నిర్మాణంలో ఉన్న భవనంలో నిలువ ఉంచారు. సమాచారం అందుకున్న పోలీసులు మన్సూరాబాద్ కాలనీల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న శ్రీనును అదుపులోకి తీసుకుని విచారించారు. సూర్య పరారీలో ఉన్నాడు. అయిదున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని (12బ్యాగులు), ఒక బైకు, వెయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.